క్లుప్తంగా

మద్యం పట్టివేత

గద్వాల క్రైం: మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఆనంద్ తెలిపారు. గద్వాల మండలంలోని పూడూరుకు చెందిన సతీష్‌కుమార్ కిరాణా దుకాణం నడుపుతూ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చింది. ఈ మేరకు ఆదివారం రాత్రి కిరాణంలో సోదా చేయగా రూ.50 వేల విలువ గల మద్యం సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఫొటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నిక

ఉండవెల్లి: మండల కేంద్రంలోని వేంకటేశ్వర్ల స్వామి టెంపుల్ వద్ద ఫొటో వీడియో గ్రాఫర్ అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మహేందర్, గౌరవ అధ్యక్షుడిగా రమేష్, జనరల్ సెక్రటరీగా వేణు గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజు, కోశాధికారిగా రమేష్, శేషు, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వర్లు, జగదీష్, ఆర్గనైజర్లుగా యుగేంధర్, దేవేందర్‌లను నియమించినట్లు తెలిపారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

మానవపాడు: మండలంలోని జల్లాపురంలో కానిస్టేబుల్‌గా ఎంపికైన జయనిర్మలకు బీఎస్పీ ఆధ్వర్యంలో ఎం కేశవరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించాలన్నారు. మండలంలో కానిస్టేబుళ్లుగా ఎంపికైన కొంత మంది విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో రాంప్రసాద్, చారి పాల్గొన్నారు.

అనారోగ్యంతో సర్పంచ్ మృతి

అయిజ: మండలంలోని కుటుకనూరు గ్రామ సర్పంచ్ తిమ్మక్క (63) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా ఆమె తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు కుమారుడు, నలుగురు కూతుళ్లు ఉన్నారు.

మట్టి ట్రాక్టర్ల అడ్డగింత

కేటీదొడ్డి: మండలంలోని వెంకటాపురంలో వెలసిన శ్రీపాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన గుట్ట నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పాతపాలెం ట్రాక్టర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు విషయం తెలుసుకుని ట్రాక్టర్లను అడ్డుకున్నారు. దీంతో వెనుదిరిగాయని తెలిపారు.

తిరుమలకు భజన మండలి

అయిజ: తిరులలో నిర్వహిస్తున్న అఖండ హరినా మ సంకీర్తనలో పాల్గొనేందుకు మండలంలోని సంకాపురానికి చెందిన విజయరాయ భజన మండలి సభ్యులు ఆదివారం బయలుదేరారు. కార్యక్రమంలో తిమ్మప్ప, నరసింహాచారి, దేవర శీను, చిన్న తిమ్మప్ప, రామంలింగం, కృష్ణ, రాముడు, నరసింహులు, వెంకట్రాముడు, రవి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

అలంపూర్ రూరల్: అలంపూరర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ వివరాల ప్రకారం.. చంద్ర నాగ మునెమ్మకు ముగ్గురు కుమారులున్నారు. రెండో కుమారుడు చంద్ర సురేష్‌బాబు పట్టణంలో ఎలక్ట్రిషన్‌గా పని చేస్తున్నాడు. అతనికి మమతతో 2015లో వివాహం అయింది. సంతానం కలగలేదని భార్యాభర్తలు గొడవ పడేవారు. ఈనెల 13వ తేదీ ఉదయం 9 గంటలకు ఇద్దరు గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల, పట్టణంలో వెతికారు. కనిపించకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పంటలకు కరెంట్ కష్టాలు

- ముదురుతున్న ఎండలకు వాడుతున్న పంటలు
- తప్పనిసరిగా విద్యుత్ కోతలు
- బోరుబావుల వద్ద ఎండుముఖం..


తిమ్మాపురం శివారులో కరెంట్ కోతలతో వాడుముఖం పట్టిన మిరుప పంట

అయిజ: వర్షాకాలంలో సకాలంలో వర్షాలు కురువకపోవడంతో రైతులు కేవలం బోరుబావుల మీదనే ఆధారపడి సాగు చేశారు. ఈ ఏడాది మండలంలోని వివిధ గ్రామ శివార్లలో రైతులు వేల సంఖ్యలో బోరుబావులు తవ్వుకున్నారు. బోరుబావుల్లో నీరు రాకపోయినా, కొన్ని బోరుబావుల్లో వచ్చిన నీటిని సద్వినియోగం చేసుకునేందుకు విద్యుత్ మోటర్లను అమర్చుకున్నారు. ఇప్పుడు కరెంట్ కోతలు ఎక్కువకావడంతో పంటలకు తగినన్ని నీళ్లు పారించలేక పోతున్నారు. దానివల్ల పంటపొలాలు ఎండుముఖం పట్టాయి.

విద్యుత్ కోతల వివరాలు..

మండలంలోని ఉత్తనూరు సబ్‌స్టేషన్ నుంచి ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7గంటల వరకు గంట పాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. భూంపురం, సంకాపురం సబ్‌స్టేషన్లకు ఉదయం 7 నుంచి 9గంటల వరకు, తుపత్రాల, కేశవరం సబ్ స్టేషన్‌లలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, మేడికొండ, చిన్న తాండ్రపాడు సబ్ స్టేషన్లలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, బైనిపల్లి, సింధనూరు సబ్‌స్టేషన్లలో మధ్యాహ్నం 1గంట నుంచి 3 గంటల వరకు, మూగోనిపల్లి సబ్ స్టేషన్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు, తొత్తినోనిదొడ్డి సబ్‌స్టేషన్‌లో సాయంత్ర 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.

బోరుబావుల కింద పంటసాగు..

మండలంలో ఈ ఏడాది వానాకాలంలో సుమారు 50వేల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేశారు. జూన్‌లో కురిసిన వర్షాలకు 402 ఎకరాలలో కంది, 832 ఎకరాలలో ఆముదం, 8,603 వేరుశనుగ, 20,240 ఎకరాలలో పత్తి పంటలను సాగుచేశారు. సుమారు 15వేల ఎకరాల్లో మిరుప పంటలు సాగు చేశారు. 5వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగుచేశారు. వాటిలో 30 శాతం బోరుబావులకింద సాగుచేసినవే ఉన్నాయి. వాటిలో ఎక్కువ శాతం మిరుప పంటను సాగుచేశారు. ఇప్పటికే ఒక్కొక్క ఎకరాకు సుమారు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు పెట్టుబడి పెట్టారు. రోజురోజుకు పెరుగుతున్న కరెంట్ కోతలతో బోరుబావుల్లోంచి నీటిని తోడి పంటపొలాలకు పారించలేని దుస్థితి ఏర్పడింది. పంటపొలాలకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

ప్రణాళికా ప్రకారం సరఫరా చేస్తున్నాం..

రైతులు సాగుచేసిన పంటలపొలాలకు సరఫరా చేసే విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా ఉండేందుకు ప్రణాళిక తయారుచేసుకొని విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. లైన్‌మెన్‌లు ఎల్‌సీ తీసుకున్నప్పుడు కొంతకాలం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల విద్యుత్ సాకర్యానికి అంతరాయం కలిగినా ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తున్నాం.
– నరేందర్‌రెడ్డి, ఏఈ, అయిజ

ఎండలు ముదురుతున్నాయి..



రోజురోజుకు ఎండలు మదురుతుండడంతో పంటపొలాల్లో తేమ ఆవిరైపోతుంది. దానివల్ల పంటలకు సాగునీరు ఎక్కువగా అవసరం అవుతుంది. కరెంట్ కోతల వల్ల బోరుబావులనుంచి పంటలకు సాగునీరు పారించడానికి వీలు లేకుండా పోతుంది. అధికారులు స్పందించి విద్యుత్ కోతలు లేకుండా చేయాలి.
– తక్కన్న, రైతు, తొత్తినోనిదొడ్డి

బోరు బావుల్లో తగ్గుతున్న నీళ్లు..



ఈయేడాది వర్షాలు సంవృద్ధిగా కురవక పోవడంతో బోరుబావుల్లోని భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. దానికి తోడు పంటపొలాలకు ఏర్పాటు చేసుకున్న కరెంట్ కోతలకు గురవుతుంది. దానివల్ల రెండు ఎకరాలకు పారాల్సిన సాగునీరు కేవలం ఒక ఎకరానికే పారుతుంది. దానివల్ల పంటలు ఎండుముఖం పట్టాయి. కరెంట్ కోతలు లేకుండా చూడాలి.
– తిప్పన్న, రైతు, ఈడుగోనిపల్లి

ప్రణాళిక చేసుకోవాలి..



బోరు బావుల కింద సాగుచేసిన పంటలు కరెంట్ కోతలవల్ల వాడుముఖం పట్టాయి. రైతులు బోరుబావులవద్ద నీటి వసతిని అంచనా వేసుకొని ఎక్కువగా మిరుప పంటను సాగు చేశారు. ఈమధ్య కరెంట్ కోతలతో పంటలు వాడిపోతున్నాయి. అధికారులు స్పందించి ప్రణాళికా ప్రకారం విద్యుత్ సరఫరాను మెరుగుపర్చాలి.
– మేకల నాగిరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు

స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం


కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

అలంపూర్: భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం యువతకు స్ఫూర్తిప్రదాత అని వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు పోలీస్ చిన్నయ్య అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వామి వందేమాతరం, స్వామి వివేకానంద యూత్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆరవణలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి అభినందన సభ నిర్వహించి సన్మానించారు. సాధారణ పేపర్ బాయ్‌గా జీవితం ఆరంభించిన ఆయన మిసైల్ మ్యాన్ స్థాయికి ఎదిగారన్నారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ సొసైటీ సభ్యులు రజినిబాబు, రంగస్వామి, బుజ్జి యాదవ్, సురేష్, రవి, మల్లయ్య, ఈశ్వర్, ప్రశాంత్ నాయకులు తుమ్మల రవికుమార్, సర్దార్ బాషా, కళాకారుడు ఆశన్న ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఉండవెల్లి: 1996–97 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి అలనాటి విషయాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. మహిళలు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూర్వ విద్యార్థి మునిస్వామికి రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో అతనికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, హనుమంతు, లక్ష్మీనారాయణ, దేవన్న, పాషా, కుసుమకుమారి, మనోహర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు



గద్వాల: వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆదివారం కేటీదొడ్డి మండలం కొండాపురం, జిల్లా కేంద్రంలోని దౌదరపల్లి, గట్టు, మల్దకల్, ధరూర్ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీజేపీలో చేరా రు. వారికి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అ రుణ పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కా ర్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నా యకులు రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు హ న్మిరెడ్డి, శ్రీపాదరెడ్డి, ఎర్రభీంరెడ్డి, అశోక్, దనంజయ్, నాగేష్ పాల్గొన్నారు.

తెలంగాణ ఏర్పడ్డాకే అభివృద్ధి సాధ్యమైంది


మాట్లాడుతున్న బండ్ల జ్యోతి

గద్వాల రూరల్: స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా ఏ రాజకీయ పార్టీ చేయని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ చేశారని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. ఆదివారం ధరూరు మండలంలోని పెద్ద చింతరేవుల, భీంపురం, ఎములోనిపల్లి, రేవులపల్లి, చింతరేవుల, నర్సన్‌దొడ్డి గ్రామాల్లో ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప ద్మా వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, డీఆర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పెద్దచింతరేవుల ఆలయంలో పూజలు

దరూర్ మండలంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ప్రత్యేక పూజలు చేశారు.

జమ్ములమ్మ ఆలయంలో..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి సర్పంచు బండ్ల జ్యోతి జమ్ములమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

గట్టు: చాగదోనలో ఇంటింటికి తిరుగుతూ సాయి సాకేత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడు, ఎంపీపీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ


అయిజలో తనిఖీ చేస్తున్న ఎస్ఐ నరేష్‌కుమార్


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది

అయిజ: ఎలక్షన్ కోడ్ అమల్లో భాగంగా పోలీసులు అయిజ పట్టణంలో వాహనాలు తనిఖీ చేశారు. పట్టణంలోని మేడికొండ టీరోడ్డు, రాయచూర్ రోడ్డు, గద్వాల టీరోడ్డు, కర్నూలు, రాయిచూరు, ఉప్పలదొడ్డి పేట చౌరస్తా రోడ్లలో కార్లు, మోటార్ సైకిళ్లు, ఆర్టీసీ బస్‌లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేష్ కుమార్, హెడ్‌కానిస్టేబుల్ జయన్న, కానిస్టేబుళ్లు రమణ, వైకుంతం పాల్గొన్నారు.

కేటీదొడ్డి: తెలంగాణ–కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులలోని ఏర్పాటు చేసిన కేటీదొడ్డి మండలంలోని చింతలకుంట చెక్‌పోస్టును ఆదివారం ఎక్సైజ్ సీఐ గోపాల్ విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం బహిరంగ ప్రదేశాలో మద్యం తాగుతున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి వారిపై కేసు లు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. వారి వెంట ఎస్ఐ కానిస్టేబుల్ ఉన్నారు.

మానవపాడు: మండలంలోని చంద్రశేఖర్‌నగర్, శ్రీనగర్, మానవపాడు, బోరవెల్లి స్టేజీ సమీపంలో ఆదివారం ఎస్ఐ రాము ఆధ్వర్యంలో తనిఖీని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ముమ్మరంగా వాహ నాలు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అధిక మొత్తంలో డబ్బులు పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆధారాలు లేకుండా డబ్బులు వాహనాల్లో తీసుకెళ్లొద్దని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు


శేషవాహనంపై ఊరేగుతున్న స్వామివారు


ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

అయిజ: పట్టణ సమీపంలోని స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయంలో ఆదివారం నవరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో రాత్రి సమయంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వరస్వామివారి ఉత్స విగ్రహాలను శేషవాహనంపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. స్వామి వారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు భోజన వసతి కల్పించారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు


ఎర్రవల్లిలో బాణా సంచా కాల్చుతున్న నాయకులు


శాంతినగర్‌లో..

ఎర్రవల్లిచౌరస్తా: అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు అలంపూర్ టికెట్‌ను ప్రకటించి మొదటి విడతలోనే బీఫాం ఇవ్వడంతో ఎర్రవల్లి కూడలిలో కాంగ్రెస్ నాయకులు బాణా సంచా కాల్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, మద్దిలేటి, ప్రభాకర్, కార్యకర్తలు ఉన్నారు.

శాంతినగర్: మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు అలంపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీఫాం కేటాయించడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. శాంతినగర్ సెంటర్‌లో టపాసులు కాల్చారు. సంపత్‌కుమార్‌కు మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో కాంగ్రెస్ నాయకులు అలంపూర్ నియోజకవర్గానికి సంపత్ కుమార్‌కు టికెట్ రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

ప్రయాణం.. ఎంతో ప్రమాదం


తాటికుంట నుంచి మల్దకల్‌కు కూలీలను తరలిస్తున్న వాహనం

మల్దకల్: ఈ ప్రయాణం ఎంతో ప్రమాదకరంగా మారింది. ప్రైవేటు వాహన డ్రైవర్లు, ప్రయాణికులు ఇంకా నిర్లక్ష్యం వీడలేదు. కూలీలు ప్రైవేటు వాహనదారులను ఆశ్రయించడంతో వారు ఆటోలు, బొలేరోలలో పరిమితికి మించి చేరవేస్తూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. నిత్యం వివిధ గ్రామాలకు చెందిన కూలీలతో పాటు గద్వాల, ధరూరు, గట్టు ప్రాంతాల నుంచి గూడ్సు వాహనాలు, ప్యాసింజర్ వాహనాల్లో పరిమితికి మించి కూలీలను తరలిస్తున్నారు. గూడ్సు ఆటోలో ప్రయాణికులను చేరవేస్తున్న క్రమంలో చిన్నపాటి ప్రమాదాలు జరిగినా భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

బాలాత్రిపుర సుందరిదేవిగా అమ్మవారు


ధరూరులో బాలత్రిపుర సుందరిదేవి అలంకరణలో కాళికాదేవి అమ్మవారు


గట్టులో..


ఉండవెల్లిలో..


అయిజలో..


మల్దకల్‌లో..

గద్వాల రూరల్: శరన్నవరాత్రి ఉత్సవాలు ధరూర్ మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయంలో అమ్మవారు బాల త్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

గట్టు: దేవీ నవరాత్రుల్లో భాగంగా మండల కేంద్రంలో అంబాభవాని మాతను ఆదివారం బాల త్రిపుర సుందరిఅమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ నవరాత్రుల ప్రారంభం సందర్భంగా నవధాన్యాలతో మొలకలు వేశారు. కోట్లగేరిలోని కాళికాదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలను నిర్వహించారు.

కొలువుదీరిన దుర్గమ్మ

ఉండవెల్లి: మండలంలోని మండల కేంద్రం, కంచుపాడులో శర్రన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాలు కొలువుదీరాయి. గాంధీనగర్, అనుసూయమ్మ కాలనీ, మణికంఠ అయ్యప్పస్వామి ఆలయంలోని సరస్వతి అమ్మవారి విగ్రహానికి బాలత్రిపుర సుందరిగా అలంకరించారు. బైరాపురంలోని రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కంచుపాడులో రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు ఆంజనేయ శర్మ, సురేందరాచార్యులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


గట్టులోని భవానీ ఆలయంలో పూజలకు హాజరైన మహిళలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం..

అయిజ: పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో, అంబ భవానీ ఆలయంలో, కాళికామాత ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. పంచసూక్త పారాయణం, ప్రదోష పూజ, కుంకుమార్చన, కుమారి పూజ, బతుకమ్మ సంబరాలు, పెద్దపూజ, చిన్న పూజ, మహా మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

శాంతినగర్: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శాంతినగర్‌లో వెలసిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు మొదటి రోజు ఆదివారం బాలత్రిపుర సందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రసాదాలను ఆలయ అర్చకులు వినయ్ కౌశిల్‌శర్మ భక్తులకు పంచిపెట్టారు. భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షుడు రావూరి సురేష్‌కుమార్ అన్ని ఏర్పాట్లు చేశారు.

మల్దకల్: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారు బాలత్రిపుర సుందరదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బాదం శ్రీనివాసులు, ఇల్లారు నాగరాజు, అల్లంపల్లి నాగరాజు, వెంకటేష్, రాజు, రామక్రిష్ణ, సురేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.


శాంతినగర్‌లో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు


చెన్నిపాడులో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

మానవపాడు: మండలంలోని చెన్నిపాడులో దుర్గామాత అమ్మవారిని చెన్నకేశవయూత్ ఆధ్వర్యంలో పండితులు శ్రీకాంత్‌శర్మ అధ్యక్షతన ఆదివారం దేవీనవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణ, మునిస్వామి, రాఘవేంద్ర పాల్గొన్నారు.